చెరుపకురా—చెడదవు

శ్రీమతి వి. యం. రత్నమ్

గోపాలరావు కలెక్టరు కచేరిలో హెడ్ క్లర్కు. అతను తన అర్ధాంగియగు సుందరితో తన నూతన గృహమందు దినముల వెళ్ల బుచ్చుచుండెను.

మోహానుడన్నా, గోపాలుడన్నా సీతమ్మకు సమాన ప్రేమయే. అంత మాత్రము చేత వారిరువురికి గూడ తల్లియందు సమాన ప్రేమయుని, భక్తి దయ యున్నదని భావించుట తప్పు. అసలు సంగతియేమిటంటే తల్లిని చూస్తే మన హెడ్ క్లర్కు గోపాలునకు ఒళ్లు మండుతుంది. తల్లి పూర్వకాలపు మనిషి. తానో నవీన నాగరికతా సాంప్రదాయకుడు. సుందరి సంగతిచెప్ప నక్కఱలేదు. మొత్తముమీద కొడుకు కోడండ్ల యిద్దరికి సీతమ్మమీద యిష్టంలేదు. ఆమె వారికి కనపడకూడదు. ఆమెను వాళ్లిద్దరూ బాధించడంలో ఒకరికొకరు తీసిపోరు.

గోపాలరావుయిల్లు విశాలమయినది. ఆ యింట్లో ఒకమూల సీతమ్మ మోహానుడు వుండేవారు. మోహానునకు తల్లియందు బహుప్రేమ, కాని యేమి చేయకలడు. తనకా యింకా నౌఖరీలేదు. అందుచేత మోహానుడు పాపం యేమిచేయగలడు? అప్పుడప్పుడు తను తల్లితోపాటు, అన్నగారియొక్క వదినగారియొక్క ఆగ్రహమునకు గురియై తిండికూడ లేకుండావుండేవారు. కన్నతల్లి, తమ్ముడు అని పిసరంతైన అభిమానం మన హెడ్ క్లర్కు గోపాలునికిలేదు. ఎలాగో పొర బాటున వాళ్ళని యింట్లో వుండనిచ్చేవారు. యెందుచేతనో తెలుసునా! తన వుద్యోగపు దర్జాకు లోపంకలుగుతుందేమోనని వాళ్ళు పైకిపోతే.

సీతమ్మ గోపాలుని ముఖమైనా చూడడం అవకాశంలేదు. చివరికెలాగో ఒకరోజు కొడుకును చూచుటకు నిశ్చయించింది. మోహానుడు "అమ్మా! వద్దు వద్దు...వాళ్లిద్దరు రాక్షసులు" అని యెన్ని చెప్పినావినక గోపాలుని గదివద్దకువచ్చి పిలిచింది. జబాబు లేదు. మళ్ళీ ఒకమాటు తలుపుతట్టి "గోపాలం" అని పిలచింది.

సుందరి యీవాళ చాలాహడావిడిలో వుంది. కలక్టరుగారు కుటుంబముతో విందు గుడుస్తారట. అందుచేత సుందరి యిల్లంతా బాగా అలంకరించి, తాను చక్కనిచుక్కలా శృంగారించుకుని, వంటలక్కడు వంటగురించి ఆర్డర్లుయిచ్చి యింక చేయాలిసింది యేమిటా అని ఆలోచనలోయుండగా యీ నిర్భాగ్యపు సీతమ్మ పిలుపు, తలుపుమీద చరుపు ఒక్కసారి వినబడ్డాయి. సుందరి మొహం యేదో పట్టుకున్నదానిమొహంలా తయారయింది. పట్టలేనికోపం వచ్చింది. ఇహ పూరుకోక "అబ్బా! యీ పాపిష్టిదానితో వేగలేకుండాయున్నాను. పనిపాట చేయలేని యీ ముసలిదానిని, యీ అరవై యేళ్ల పాతపంజరంలాంటిదానిని, మొహంచూస్తే తుమ్మల్లో పొద్దు కూకినట్లున్న యీాళని గ్రహాన్ని అత్త అత్తఅని చెప్పుకొనుటకుకూడ సిగ్గవుతూంది. ఇంటికి తీరాఅంతా వచ్చేవేళ పసికట్టి పగ పట్టునట్లు వచ్చింది. దీనిని తక్షణం తరిమెయ్యాలి." అనితోక త్రొక్కిన త్రాచులాలేచి

562

"ఈవాళ మాదొరగారు భార్య విందుకు వస్తారు. నువ్వు యిక్కడ కనపడితే బాగుండదు. త్వరగా వెళ్లు" అని అరిచింది.

"ఒక్కసారి మా గోపాలంతో మాట్లాడి వెళ్ళిపోతాను. మీగదిలో నాకేమీ పనిలేదు. నాకేమీ అక్కర్లేదు తల్లీ" అని దీనంగా అంది అత్తగారు. పాపం అమాయికురాలు. యిప్పటి అత్తగార్లంటెండయితే వక నాటకం నడిచేదే రోజూ. కాని సుందరి అత్తగారి మెడపట్టుకుని గెంటివేయబోగా పాపం గోపాలం అడ్డంవచ్చి "యీ ముసలిదానికి మంచిచెడ్డా తెలియదు. తను యిలా మన దగ్గరకు వస్తూంటే మన దర్జాకు లోపమని యెరగదు. యెన్నిసార్లు బుద్ధిచెప్పినా యింతే. అయినా, గట్టిగా దెబ్బపడకుండామట్టుకుజాగ్రత్తపెట్టుకో" అని చెప్పను. దానిపైని సుందరి "నాయింటికి గొప్పవారందరూ వస్తూంటే యీ నిర్భాగ్యురాలు వారికంటపడితే నాకు తలవంపుగా వుంటుంది" అని సీతమ్మను లేవమనెను. "నేనేమితప్పు చేసేనే సుందరి? నా మీద యెందుకు యీకోపం" అని సీతమ్మ కళ్ళనీళ్లుపెట్టుకుంటూ అడిగెను. "ఇక సుందరి కోపం పట్టచాలక "నీవు కొడుకునుకని నాకు అత్తగారగుటే గొప్పబుద్ధి తక్కువపని" అని కసరికొట్టింది. "దాని ననవలసినపనేముంది. మన బంగారం మంచిదయితే అన్నట్లు మా గోపిగాడికి బుద్ధివుంటే యీగండుతనం వుండకపోను. పచుచు కాపురం చిదుకులమంట అన్నట్లు నాకొడుకులోకువ కనిపెట్టి యిది నన్నింతబాధలు పెడుతూయున్నది. వద్దు వద్దని యెంతచెప్పినా వినకుండా వచ్చినందుకు నాకు శాస్తి అయింది" అని యేడుస్తూ తిరిగి మోహనంవద్దకి వచ్చింది. "ఎందుకు యేడుస్తావు. నేను చెప్పిన మాట విన్నావా? వారు అంతకన్న యెక్కువ చేస్తారనుకున్నావా! ఇంక మనం యిక్కడవుండలేము. వాళ్లు వుండనియ్యరు. యేదైనా దోవ చూడా" లని మోహనం తల్లి నోదార్చెను. సీతమ్మ కొడుకుతో "నాయనా! యెప్పటికయినా యిక నీవే నా దిక్కు. వాడీ డబ్బుకోసం కాకపోయినా వాడిని విడవలేక యిన్నాళ్లు బాధపడ్డా. ఇంక చాలు. భగవంతుడున్నాడు. ఇక్కడ నుంచి లేచిపోతే యేదోయింతలోకాన్ని మంచి చేసుకుని బతకొచ్చు" అని సమాధానం చెప్పింది సీతమ్మ.

సుందరమ్మగారి యింటివద్ద కారు వచ్చి ఆగింది. గోపాలరావు చిరునవ్వుతో కలెక్టరుగారికి 'షేకుహాండు' యిచ్చి లోపలికి తీసుకెళుతూంటే, సుందరి సావిత్రమ్మగార్ని రెండు చేతులతో షేకుహాండు చేసి తిప్పుకుంటూ పెరటిదార్ని లోపలికి దోవ చూపించింది. వారందరికీ కొంతసేపు యిష్టాగోష్టి అయినాక వడ్డనలు, భోజనాలు ఆరంభం అయేయి. కలక్టరుగారి భార్య సావిత్రమ్మగారు వూరుకోలేక "అవడ్డించే ఆవిడ మీ అత్తగారేనా? పాపం వక్కర్తే వంట అంతా చేసింది. మీరుకూడా మడి కట్టుకోకపోయేరా" అని అన్నది. నిజానికి వడ్డించేది వంటలక్క. అత్తగార్ని వక చిన్నగదిలో పెట్టిపైకిరావద్దని చెప్పింది. ...రిప్పుడు సమాధానం చెప్పాలిగా సావిత్రమ్మగారితో.

563

అందుచేత యిలాఅంది "అయ్యో నాకు అంత అదృష్టమా. మా అత్తగారుపోయి 5 నెలలయింది. పెద్ద దిక్కు లేక చాలా యిబ్బంది పడుతున్నాము. ఆవిడ బతికి వుండి నన్ను కూర్చోపెట్టి యిలా చాకిరీ చేసే పత్యానికి మాకు విచారమేవుండదు. ఇంతకు ఆమె అదృష్టవంతురాలే."

ఇదంతా నమ్మింది సావిత్రమ్మగారు. ప్రస్తావన మార్చింది. కొంతసేపటికి భోజనాలయేయి. తర్వాత మాటల సందర్భంలో సుందరమ్మ యిల్లు చూడాలనుందని సావిత్రమ్మగారంది.

దీనితో సుందరి భుజాలు మందరగిరి వరకు పొంగేయి. తన సిరి, సంపద అంతా దొరసానిగారికి చూపడం ఆరంభించింది. ఆమెకు చాలా గర్వం. ఎంత డబ్బున్నా, యెందరు నౌఖర్లున్నా, గర్వింపకూడదన్న సంగతి, యీ వయస్సు, యీ డబ్బు అంతా అబద్ధం అని తెలియనిస్థితిలోవుంది పాపం! ఆ సంతోషంలో తన యింటియందు ఒకమూల చిన్న గదిలో తన అత్తగారు వున్న సంగతికూడ మరిచిపోయి వరసగా గదులు, హాలులన్ని ఆవిడకు చూపిస్తూ యీ చిన్న గదిదగ్గరికి దయచేశారంతా. మంగతో గుడ్డసిరు తుడుచుకుంటున్న ముసలిది, వోదారుస్తున్న మోహానం కళ్లబడ్డారు.

"వీరెవరు?" అని సావిత్రమ్మగారు ప్రశ్నించింది.

"మే మెవరైతే మీకేమమ్మా! మీరేం ఆరుస్తారా. తీరుస్తారా!"

"అల్లా కాదమ్మా! అడిగేను మంచి చెడ్డ. చేతనైతే చేస్తాను. లేకపోతే విచారిస్తాము. మీ సంగతికాస్త చెప్పడం ధర్మం గాదూ" అని అంది కలక్టరుగారి భార్య.

"మీకు విందు చేసినవారు నా పెద్ద కొడుకూ కోడలూ నమ్మా! నా అవస్తేమని చెప్పను" అని మెల్లగా అంతా చెప్పింది. మన సుందరి సావిత్రమ్మగార్లు వకరికేసి వకరు చూచుకున్నారు. సావిత్రమ్మగారి మొహాన్న ఆశ్చర్యం కనిపిస్తూంటే రెండో ఆవిడ ముఖం కందగడ్డ లాగయింది. అక్కడికి పాపం ధైర్యం తెచ్చుకుని ఆమె "అబ్బే అది పిచ్చిదండి. అంచేతే గదిలో పెట్టేము" అని సావిత్రమ్మగారితో అంది. ఇంతవరకూ వచ్చేక సంగతి దాగుతుందా? దొరగార్కి వారి భార్యాకు యీ చిన్న దొరగారి వారిదొరసానిగారి సంగతి తెలిసింది. కలక్టరుగారు భార్యాకూడా మంచి యింటివారు. మంచి హృదయం గలవారు. చాలా విచారించేరు. సమయం కనిపెట్టి మన మోహానానికి నౌఖరీ యిప్పించేరు. మోహానం తల్లి వేరే హాయిగా కాపురం చేస్తూవుంటూన్నారు. కొంత కాలానికి మన సుందరిప్రభ యింట్లో యెవరు లేకపోవడంవల్ల తన తాబేదార్లమీద పడి అక్కడినుంచి దొరగారి నోటీసులోకి వెళ్లింది. గోపాలానికి యింటికి దారి చూపించేరు వక చిన్న లంచపు కేసులో.

"మోహానం! అనుభవంమీద కానిదేమి తెలియదురా."

"అన్నయ్యా! జరిగినదానికి చింతించకు. హాయిగా కృష్ణా, రామా అనుకూర్చుని. తక్కింది నేనే చూస్తాను."